సమానంగా ఉండాలి. దు:ఖానికి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. తనువు యొక్క రోగం ద్వారా దు:ఖం లేదా మనస్సులో వ్యర్థ అలజడి ద్వారా దు:ఖం, వినాశీ ధనం లేదు అనే దు:ఖం, స్వయం యొక్క బలహీన స్వభావ సంస్కారాలు లేదా ఇతరుల స్వభావ సంస్కారాల ద్వారా దు:ఖం యొక్క వాయుమండలం లేదా తరంగాల ద్వారా దు:ఖం, సంబంధ సంప్రదింపుల ఆధారంగా దు:ఖం తమవైపుకి లాగుతాయి. కానీ అతీతమైనవారు కదా! సంసారం మారిపోయింది అంటే సంస్కారం కూడా మారిపోవాలి. స్వభావం మారిపోయింది కాబట్టి సుఖమయ సంసారంలోని వారిగా అయ్యారు. బికారీగా అయిపోయారు అంటే దేహం అనే ఇల్లు కూడా మీది కాదు. బికారీగా అయిపోయారు కదా! కానీ బాబా యొక్క సర్వఖజానాలకు యజమానిగా కూడా అయ్యారు. స్వరాజ్యాధికారిగా కూడా అయ్యారు. ఇటువంటి నషా లేదా సంతోషం ఉంటుందా? వారినే అంటారు నిశ్చింత చక్రవర్తులు అని. అందరూ చక్రవర్తులే కూర్చున్నారు కదా? చక్రవర్తిత్వం బాగా నడుస్తుందా? రాజ్యకార్యకర్తలు అందరూ ఆజ్ఞలో నడుస్తున్నారా? ఏదీ కూడా చక్రవర్తులైన మిమ్మల్ని మోసం చేయటం లేదు కదా? అందరూ అలాగే అలాగే అని అంటున్నారా? మీ రాజ్యసభ పెట్టుకున్నారా? రాజులు సభ పెట్టుకుంటారు కదా అందరూ యధార్ధంగా పని చేస్తున్నారా లేదా అని. ఖజానాలతో భండారా నిండుగా ఉందా? మీ భండారా ఎంత నిండుగా ఉంది? అంటే సదా మహాదానిగా అయ్యి దానం ఇచ్చినా కానీ తరగని భండారా. పరిశీలించుకున్నారా? బ్రహ్మాకుమార్‌గా అయిపోయాము, యోగిగా అయిపోయాము అనే సోమరితనం యొక్క నషాలో పరిశీలన మర్చిపోలేదు కదా? సదా మీ రాజ్యాన్ని పరిశీలించుకోండి. అర్ధమయ్యిందా? పరిశీలించుకోవటం అయితే వస్తుంది కదా! ఎక్కువగా పాతవారు. అనుభవీల సంఘటన కదా! అనుభవీ అంటే శక్తి ఉన్నవారు. ఏ శక్తి? స్వరాజ్యం యొక్క శక్తి. అటువంటి శక్తి కలవారే కదా? ఈ రోజయితే ఇప్పుడొచ్చారు. పరిశీలన చేసుకోవటానికి మేము మంచి చక్రవర్తులనే సర్టిఫికెట్ తీసుకోవటానికి నామధారి రాజులా? లేక కార్యం చేసే రాజులా. ఏ సర్టిఫికెట్ తీసుకుని వెళ్తారు? ఇవన్నీ అద్దాల మహల్‌లో మీరు చూస్తారు. అర్థమయ్యిందా?

సదా సుఖ సంసారంలో ఉండేవారికి, నిశ్చింత చక్రవర్తులకి, సదా రాజ్యాధికారి సమర్థ ఆత్మలకి, సదా సర్వ దు:ఖాల నుండి అతీతంగా సుఖదాత బాబాకి ప్రియంగా ఉండేవారికి, అనుభవీ శక్తి ఉన్న శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితానికి శృంగారం - స్మృతి, వృత్తి మరియు దృష్టి యొక్కస్వచ్ఛత..... 9-5-83

స్వచ్ఛంగా, పవిత్రంగా, శ్రేష్టంగా లేదా పూజ్యులుగా తయారుచేసే పరమ పవిత్రుడైన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరి యొక్క శ్రేష్ట కర్మ యొక్క రేఖను చూస్తున్నారు. ఈ కర్మ రేఖ ద్వారానే వర్తమానం మరియు భవిష్య అదృష్టరేఖ గీయబడుతుంది. బ్రాహ్మణులందరి కర్మ రేఖ లేదా కర్మల కథ లేదా కర్మల ఖాతాను చూస్తున్నారు. భాగ్యవిధాత తండ్రి, కర్మలగుహ్యగతి జ్ఞాత అయిన తండ్రికి స్వయంగా వారసత్వానికి అధికారులైన పిల్లలు మరియు స్వయం విధాత


Created by Universal Document Converter

బాప్‌దాదా పిల్లలందరికీ స్వర్ణిమ అవకాశం ఇచ్చారు. అందువలన ఎవరు ఎంత భాగ్యం తయారు చేసుకోవాలనుకంటే ఎంత సర్వ ప్రాప్తి స్వరూపంగా అవ్వాలంటే అంత తయారు చేసుకునే సంపూర్ణ అధికారం ప్రతి ఒక్కరికీ ఉంది. అధికారం ఇవ్వటంలో నెంబర్ లేదు. స్వతంత్రం ఉంది. మరియు డ్రామానుసారంగా వరదాని సమయం యొక్క సహయోగం కూడా ఉంది. అది కూడా అందరికీ సమానం. ఇంత స్వర్ణిమ అవకాశం లభిస్తున్నా కానీ బేహద్ ప్రాప్తిని కూడా నెంబర్‌వారీగా హద్దులోకి తీసుకువచ్చేస్తున్నారు. బాబా బేహద్, వారసత్వం బేహద్, అధికారం కూడా బేహద్. కానీ తీసుకునేవారు నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారు? దీనికి సంక్షిప్తంలో రెండు కారణాలున్నాయి. 1. బుద్ధిలో స్వచ్ఛత లేదు. బుద్ధి స్పష్టంగా లేదు. 2. ప్రతి అడుగులో సావధానం లేదు. ఈ రెండు కారణాల వల్ల నెంబర్‌వారీగా అయిపోతున్నారు. ముఖ్య విషయం స్వచ్ఛత. దీనినే పవిత్రత లేదా మొదటి వికారంపై విజయం అని అంటారు. బ్రాహ్మణ జీవితంలోకి వచ్చారు. అంటే బ్రాహ్మణజీవితం ముఖ్య ఆధారం అయినా, నవీనత అయినా, అలౌకికత అయినా, జీవితానికి అలంకరణ అయినా కానీ అది పవిత్రత. బ్రాహ్మణజీవితం యొక్క ప్రతిజ్ఞయే - కామజీత్‌లుగా అవ్వటం. ఈ అసంభవాన్ని సంభవం చేసి చూపించటమే శ్రేష్టజ్ఞానం మరియు శ్రేష్ఠ జ్ఞానం యొక్క దాతకు గుర్తు. ఎలాగైతే నామధారి బ్రాహ్మణులకి గుర్తుగా జంధ్యం మరియు పిలక చూపిస్తారో అలాగే సత్యమైన బ్రాహ్మణులకు గుర్తు పవిత్రత మరియు మర్యాదలు. జన్మ లేదా జీవిత గుర్తుని సదా జాగ్రత్తగా ఉంచుకోవాలి. పవిత్రతకి మొదటి ఆధార పాయింట్ - స్మృతి యొక్క పవిత్రత. నేను ఆత్మని అని కాదు, నేను శ్రేష్ట పవిత్ర ఆత్మని అని అనుకోవాలి. ఆత్మ అనే మాటయితే అందరూ చెప్తారు. కానీ బ్రాహ్మణాత్మ సదా ఇదే అంటారు - నేను శుద్ధ పవిత్రాత్మను, శ్రేష్టాత్మను, పూజ్యాత్మను, విశేషాత్మను. ఇదే స్మృతి యొక్క పవిత్రతకు ఆధారం. ఈ మొదటి ఆధారం గట్టిగా చేసుకుంటారా? ఈ వృత్తి సదా స్మృతిలో ఉంటుందా? ఎటువంటి వృత్తియో అటువంటి కర్మ స్వతహాగానే జరుగుతుంది. మొదట స్మృతి యొక్క స్వచ్ఛత కావాలి. దాని తర్వాత వృత్తి మరియు దృష్టి, ఎప్పుడైతే స్మృతిలో పవిత్రత వస్తుందో అంటే నేను పూజ్యాత్మను అనుకుంటే వారి విశేష మహిమ ఏమిటి? సంపూర్ణ నిర్వికారి, సర్వగుణసంపన్నులు, పదహారు కళా సంపూర్ణులు. ఇవి పూజ్యాత్మ యొక్క లక్షణాలు. వారు స్వతహాగానే స్వయాన్ని సర్వులను ఏ దృష్టితో చూస్తారు? అలౌకిక పరివారం అయినా లౌకిక పరివారం అయినా, లౌకిక స్మృతిలో ఉండే ఆత్మలయినా అందరి పట్ల పరమపూజ్యాత్మలు లేదా పూజ్యులుగా తయారుచేయాలి అనే దృష్టితో చూడాలి. పూజ్యాత్మల పట్లయినా కానీ ఒకవేళ ఏదైనా అపవిత్ర దృష్టి వస్తుంది అంటే స్మృతి యొక్క పునాది బలహీనంగా ఉన్నట్లు. ఇది మహా మహా పాపం. ఏ పూజ్యాత్మ పట్ల అయినా అపవిత్రత అంటే దైహిక దృష్టి వెళ్తుందంటే ఈ సేవాధారి చాలా మంచివారు, ఈ శిక్షకులు మంచివారు, కానీ ఆ మంచి ఏమిటి? మంచిది ఉన్నత స్మృతి మరియు ఉన్నత దృష్టి ఉండటం. ఆ ఉన్నతం లేకపోతే మంచిది ఏమిటి? ఇది కూడా బంగారు జింక యొక్క రూపం. అది సేవ కాదు. సహయోగం కాదు. కానీ స్వయాన్ని మరియు సర్వులను వియోగిగా చేయటానికి ఆధారం. ఇది మాటిమాటికీ ధ్యాసలో ఉంచుకోండి.

బాబా ద్వారా నిమిత్తమైన శిక్షకులు లేదా సేవా సహయోగిగా అయిన ఆత్మలు అక్కయ్య అయినా లేక అన్నయ్య కానీ సేవాధారి ఆత్మల సేవ యొక్క ముఖ్య లక్షణం త్యాగం మరియు


Created by Universal Document Converter

తపస్సు. ఈ లక్షణం ఆధారంగా త్యాగి మరియు తపస్వి అనే దృష్టి ఉంచుకోండి కానీ దైహిక దృష్టి కాదు. శ్రేష్ట పరివారం కనుక శ్రేష్ట దృష్టి ఉంచుకోండి. ఎందుకంటే ఈ మహాపాపం ఎప్పుడూ ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవం చేసుకోనివ్వదు. అందువలన సదా ఇదే స్మృతిలో ఉంచుకోండి. పూజ్యాత్మలు బదులు పాపాత్మలుగా అవ్వద్దు. ఈ ఒక్క వికారం ద్వారా మిగిలిన వికారాలన్నీ స్వతహాగానే ఉత్పన్నమవుతాయి. మనం అనుకున్న కోరిక పూర్తి కాకపోతే క్రోధం కూడా వచ్చేస్తుంది. అందువలన ఈ విషయాన్ని తేలికగా భావించవద్దు. దీనిలో సోమరిగా అవ్వకండి. బయటకి శుభ సంబంధం, సేవా సంబంధం అనే రాయల్ రూపం యొక్క పాపాన్ని పెంచుకోకండి. ఈ పాపానికి ఎవరు దోషులుగా అయినా కానీ ఇతరులను దోషిగా చేసి స్వయం సోమరితనంగా అవ్వద్దు. నేను దోషిని అని ఎప్పటి వరకూ ఈ జాగ్రత్త ఉంచుకోరో అప్పటి వరకూ ఈ మహాపాపం నుండి ముక్తి అవ్వలేరు. ఏ రకమైన మనసా సంకల్పం లేదా మాట లేదా సంప్రదింపులు అయినా విశేషంగా ఎవరి వైపు అయినా వంగటం అంటే అది తగుల్పాటుకు గుర్తు. ఇంకేమీ చేయటం లేదు. కేవలం మాట్లాడుతున్నారు అంతే ఈ విషయం కూడా తగుల్పాటు యొక్క శాతమే. సేవా సహయోగి వైపు విశేషంగా లోబడి ఉంటే అది కూడా తగుల్పాటు. ఎప్పుడైనా ఏదైనా సైగ లభిస్తే దాన్ని ఆ సైగతోనే సమాప్తి చేసుకోవాలి. ఇంకా మొండిగా దానిని రుజువు చేయటానికి ప్రయత్నిస్తున్నారు అంటే మీ పాపాన్ని మీరే స్పష్టం చేసుకుంటున్నట్లు. ఆ విషయం యొక్క రుజువు కాదు, పాపరేఖను పెంచుకుంటున్నారు. అందువలన విశ్వపరివర్తనా కార్యంలో ఉన్నాం కాబట్టి స్వపరివర్తన చేసుకోవటం తెలివైనవారి పని. ఏమీ చేయలేకపోతే ఏమీ చేయకండి. అంటే స్వపరివర్తన చేసుకుని ఆ విషయం యొక్క నామరూపాలను సమాప్తి చేయండి. ఇది ఎందుకు? అది ఎందుకు? ఇది ఇలా అవుతూనే ఉంటుంది అని అలా అనటం ఉంటే వాయుమండలం అనే అగ్నిలో నూనె వేయటం, విషయాన్ని పెంచటం. అందువలన బిందువు పెట్టేయండి. ఉందా లేదా అనే చర్చలోకి వెళ్ళకండి. కానీ సంకల్పం, మాట మరియు సంప్రదింపుల్లో పరివర్తన తీసుకురండి. ఈ పాపం నుంచి రక్షించుకోవటానికి ఇది విధి. అర్థమయ్యిందా? బ్రాహ్మణ పరివారంలో ఈ సంస్కారం నామమాత్రంగా కూడా ఉండకూడదు. క్రోధం యొక్క మహాభూతం గురించి మరలా చెప్తాను.

ఇవి విశేషంగా ధ్యాస ఉంచుకోవలసిన విషయాలు. ఎవరైతే వచ్చారో వారు విశేషంగా బలం నింపుకోవటానికి వచ్చారు కదా! ఏ బలహీన సంస్కారం అయినా సదాకాలికంగా సమాప్తి చేసుకోవటానికి వచ్చారు. అందువలన బలహీన సంస్కారాల యొక్క సమాప్తి సమారోహం చేసుకుని వెళ్ళాలి. ఈ సమారోహం జరుపుకుంటారు కదా! విశేషంగా పాతవారి గ్రూపు కదా! మీరు ఈ సమారోహం జరుపుకున్నప్పుడు పాతవారు కూడా ఉత్సాహ ఉల్లాసాలలోకి వస్తారు. ప్రతి సంవత్సరం ఈ సమారోహం జరుపుకునే విధంగా ఉండకూడదు. ఒకసారి ఈ సమారోహం మరియు మరలా సంపన్న సమారోహం జరుపుకోవాలి. సదాకాలికంగా సమాప్తి సమారోహం జరుపుకుంటారు కదా! దీనిలో మాతలు కూడా వస్తారు. అధర్ కుమారులు కూడా వస్తారు. కేవలం పాండవులు జరుపుకునేదే కాదు. కుమారీలు, టీచర్స్, అదర్ కుమారులు అందరూ జరుపుకోవాలి. అందరూ కలిసి ఈ సమారోహం జరుపుకోండి. బాగుంది కదా! కుమారీలు శక్తులు కదా! శక్తి రూపం యొక్క సమారోహం జరుపుకోండి. మంచిది.


Created by Universal Document Converter

సదా స్వయం పట్ల శుభచింతకులకి, సదా స్వపరివర్తన కార్యంలో ముందు నేను అనే పాఠంలో నెంబర్‌వన్ వచ్చేవారికి, సదా సంకల్పం, మాట మరియు సంపర్కంలో సర్వుల పట్ల బేహద్ స్మృతి స్వరూపులకి, సదా స్వచ్ఛత మరియు సావధానంలో ఉండేవారికి, పవిత్ర పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యువకులకు అవ్యక్త బాప్‌దాదా యొక్క సందేశం ...... 11-5-83

సదా దయాహృదయులు, దయాసాగరుడు అయిన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా హంసాసనాధికారి పవిత్ర హంసల యొక్క సభను చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్టాత్మ పవిత్ర హంస అంటే సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే సంలగ్నతతో నిమగ్నమయ్యే ఆత్మలు. ఈ స్థితియే హంసాసనం. ఇటువంటి పవిత్రహంసలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ పవిత్రహంస. జ్ఞానీ యోగీ ఆత్మ. విశ్వకళ్యాణకారి. ప్రతీ ఒక్కరి హృదయంలోనూ మనోభిరాముడైన బాబా యొక్క స్మృతి నిండి ఉంది. ప్రతీ ఒక్కరూ తమ వర్తమానం మరియు భవిష్యత్తు తయారు చేసుకోవటంలో సంలగ్నతతో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇటువంటి శ్రేష్ట సంఘటనను కల్పమంతటిలో సంగమయుగంలో తప్ప మరెప్పుడూ చూడలేరు. ఒకే పరివారం, ఒకే సంలగ్నత, ఒకే లక్ష్యం ఇలా మరలా ఎప్పుడైనా చూస్తారా? బాప్‌దాదాకి కూడా పిల్లలంటే గారం. ఇంత పెద్ద పరివారం లేదా సంఘటన మరియు ప్రతీ ఒక్కరూ శ్రేష్ట తండ్రికి పిల్లలు అందువలన తండ్రి యొక్క వారసత్వానికి అధికారులు. అలా ఇంత మంది అధికారి పిల్లలను చూసి బాబాకి కూడా సంతోషమనిపిస్తుంది. ఈ ఒక్కొక్కరూ కులదీపకులు. విశ్వపరివర్తనకు నిమిత్త ఆత్మలు. ప్రతీ ఒక్కరి మెరిసే సితార విశ్వానికి వెలుగు. ప్రతీ ఒక్కరిలో భాగ్యం యొక్క అవినాశీ రేఖ మస్తకంలో కనిపిస్తుంది. ఇటువంటి శ్రేష్ట సంఘటన విశ్వంలో ఒకే మతం, ఒకే రాజ్యం, ఒకే ధర్మం స్థాపన చేసే దృఢ సంకల్పధారులు. బాప్‌దాదా యువకులను చూస్తున్నారు. కుమారులు అయినా, కుమారీలు అయినా కానీ ప్రతి ఒక్కరి మనస్సులో ఇవే ఉత్సాహ ఉల్లాసాలున్నాయి - మేము విశ్వానికి లేదా దేశానికి, సుఖశాంతుల కోసం భ్రమిసున్న ఆత్మలకు అంటే మన అన్నయ్యలకు, అక్కయ్యలకు సుఖం, శాంతి యొక్క అధికారం తప్పక ఇస్తాం అని. మా విశ్వాన్ని తిరిగి సుఖశాంతిమయ సంసారంగా తయారుచేస్తాం అని. ఇదే ధృడ సంకల్పం ఉంది కదా? ఇంత పెద్ద సంఘఠన చేయలేరా? శ్రేష్టాత్మలు, పవిత్రాత్మలు అంటే పవిత్రతాశక్తి మరియు మాస్టర్ సర్వశక్తివంతులు. అందువలన సర్వ శక్తులూ వెంట ఉన్నాయి. సంఘటనాశక్తి, శాంతిశక్తి, ఒకే మతం యొక్క శక్తి, ధృడ సంకల్పం యొక్క శక్తి ఉన్నాయి మరియు త్రికాలదర్శులు. అందువలన మేము అనేక సార్లు విశ్వ పరివర్తన చేసాం అని తెలుసు. అందువలన కల్పకల్పానికి విజయీలు కనుక ఇప్పుడు కూడా విశ్వపరివర్తనా కార్యంలో విజయం నిశ్చితం అయిపోయి ఉంది. అవుతుందా, అవ్వదా అనే ప్రశ్నయే లేదు. నిశ్చయబుద్ధి విజయీ అని అనుభవం చేసుకుంటున్నారు కదా - సుఖ సంసారం ఇప్పుడు రానున్నదని. విశ్వయజమానులకి విశ్వరాజ్యం నిశ్చింతగా లభిస్తుంది. యువకులు ఏమి చేస్తారు? మీ దేశం యొక్క లేదా విశ్వం యొక్క రాజ్యాధికారులకు


Created by Universal Document Converter